స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

ట్యాంక్‌ను పరిశీలిస్తున్న అధికారులు

చారకొండ, మే 27 : మండలంలో అగ్రహారంతండాలో పాఠశాలలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంక్ అపరిశుభ్రంగా మారింది. ఆదివారం నమస్తే తెలంగాణలో తాగునీటి ట్యాంక్ .. డ్రైనేజా అనే శీర్షికను మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ డీ ఈ విజయ్‌కుమార్, మిషన్ భగీరథ ఏ ఈ రితీష్, ఎంపీవో వెంకటేశ్ స్పందించారు. సోమవారం అగ్రహారం తండాలో అపరిశుభ్రరంగా మారిన ట్యాంక్‌ను పరిశీలించారు. ట్యాంక్‌ను శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. తాగునీటిపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా నీటి శాంపిల్‌ను తీశారు. తాగునీటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి నజీమ్‌సుల్తాన, గ్రామస్తులు ఉన్నారు.

కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

- కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్

వీసీలో మాట్లాడుతున్న కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్

నాగర్‌కర్నూల్, మే 27: వచ్చేనెల 4వ తేదీన నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ సూచించారు. సోమవారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ కసరత్తు కోసం జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్ కుమార్‌దీపక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ జూన్ 4న జరగబోయే ఎన్నికల లెక్కింపు కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలన్నారు. కౌంటింగ్‌లో ప్రతి అంశంలోనూ నిబంధనలను నిశితంగా పాటించాలని, కౌంటింగ్ హాల్‌లో అన్ని చర్యలతో పారదర్శకంగా ఉండాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ ఆర్‌వోలను ఆదేశించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఏర్పడే సమస్యలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత కల్పించాలని, స్ట్రాంగ్‌రూమ్‌ల నుంచి ఈవీఎంలను తీసుకొచ్చే సమయంలో ఏమైనా అలసత్వం ఎలాంటి లొసుగులు లేదా ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరగరాదని చెప్పారు. వీవీప్యాట్ స్లిప్‌లను జాగ్రత్తగా నిర్వహించాలని, భవిష్యత్తులో ధ్రువీకరణ, వ్యాజ్యం ఏదైనా ఉంటే వాటిని నియమించబడిన సీల్డ్ కవర్‌లో ఉంచాలని సీఈసీ, ఆర్‌వోలను ఆదేశించారు.

ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలి

బిజినేపల్లి బస్టాండ్‌ను పరిశీలిస్తున్న డీఎం దేవరాజు

బిజినేపల్లి, మే 27: ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని, బస్సు ప్రయాణం సురక్షితమని ఆర్టీసీ డీఎం దేవరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో పురుషుల ప్రయాణ శాతం పెంచేందుకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. నాగర్‌కర్నూల్ డిపో నుంచి హైదరాబాద్‌కు ఉదయం 4:15 గంటలకు, 11:50 గంటలకు 1939, 1949 నెంబర్ గల డీలర్స్ బస్సులు నడుస్తాయని వీటిలో ఎవరైనా రిజర్వేషన్ చేసుకొని వెళ్లవచ్చన్నారు. అదేవిధంగా కర్నూల్‌కు సైతం రెండు సూపర్ లగ్జరీ బస్సులను 9:20. 10:20 గంటలకు సర్వీసులను నడిపిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సంస్థను కాపాడాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి యువత చేయూత

వెల్దండ, మే 27 : మండలంలోని చెర్కూర్‌లో గడియరాములు అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం చెర్కూర్ గంగపుత్ర యువసేన సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాగా చందాల రూపంలో వారు రూ. 37,500 పోగు చేసి నగదును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమయంలో మైసయ్య, మల్లయ్య, కడప శ్రీను, ఆంజనేయులు, సందీప్, రమేష్, బాలస్వామి, బాలకృష్ణ, శశికాంత్, నరసింహ, కృష్ణయ్య, గణేశ్, సాయి, భాను, ప్రసాద్, శివ, గంగరాజు, మహేశ్, శ్రీను తదితరులు ఉన్నారు.

యూనిఫామ్స్ సిద్ధం చేయాలి

- డీఆర్‌డీవో ఓబులేశ్

మహిళలతో మాట్లాడుతున్న డీఆర్‌డీవో ఓబులేశ్

తిమ్మాజిపేట, మే 27 : మహిళా సంఘాలు కుడుతున్న విద్యార్థుల యూనిఫామ్స్ త్వరగా సిద్ధం చేయాలని డీఆర్‌డీవో ఓబులేశ్ సూచించారు. సోమవా రం మండలకేంద్రంతోపాటు, కోడుపర్తి గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యం లో కుడుతున్న యూనిఫామ్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలు త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో యూనిఫామ్స్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డీపీఎం అరుణాదేవి, ఏపీఎం శ్రీహరి ఇతర అధికారులు తదితరులున్నారు.

బాధితులను సత్వరమే ఆదుకోవాలి

- ఇండ్లు కోల్పోయిన వారికి రూ.5లక్షలు..
- మృతుల కుటుంబాలకు రూ.11లక్షల పరిహారమివ్వాలి
- విద్యుత్‌ను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలి
- నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

మారేపల్లికాలనీలో కూలిపోయిన కోళ్లఫారంను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట, మే 27 : మండలంలో ఆదివారం గాలివాన బీభత్సానికి అపార నష్టం వాటిల్లింది. పదిమందికి పైగా మృతిచెందగా.. ఇండ్లు, కోళ్లపారాలు కూలిపోయాయి. విద్యుత్తు స్తంభాలు విరిగిపడగా లైన్లు దెబ్బతిన్నాయి. కాలయాపన చేయకుండా ప్ర భుత్వం వెంటనే బాధితులను ఆదుకోవాలని నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి డి మాండ్ చేశారు. ఈదురుగాలులు, వర్షానికి దెబ్బతి న్న మారేపల్లి, కాలనీలలో ఆయన సోమవారం పర్యటించి బాధితులతో మాట్లాడారు. అండగా ఉంటామని భరోసానిచ్చి ఆర్థికసాయం అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రజాపాలన అని చెప్పుకొనే కాంగ్రెస్ ప్రభుత్వం సత్వరమే బాధితులకు సాయం చేయాలన్నారు. పిడుగుపాటు, ఇతర ప్రమాదాల్లో మరణించిన వారికి రైతుబీమాతోపాటు అదనంగా రూ.11లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కూలిన ఇండ్ల బాధితులకు రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. మారేపల్లికాలనీలో కరుణాకర్‌రెడ్డికి చెందిన రెండు కోళ్లఫారాలు పూర్తిగా నేలకూలడంతో రూ.50లక్షలకు పైగా నష్టం జరిగిందని.. ఆయనను వెంటనే ఆదుకోవాలన్నా రు. దెబ్బతిన్న విద్యుత్తు లైన్లను యుద్ధప్రతిపాదికన పునరుద్ధరించాలన్నారు. ఉన్నతాధికారులను పంపి జరిగిన నష్టాన్ని అంచనా వేయించాలని సూచించారు. అనంతరం విద్యుత్ అధికారులు, ఎమ్మార్వోతో ఫోన్‌లో మాట్లాడారు. జరిగిన నష్టాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేస్తామన్నారు. మృతుడు వెంకటయ్య కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 10వేలు, ఇల్లుదెబ్బతిన్న నరేశ్ కు రూ.10వేలు అందజేశారు. ఆయన వెంట ఎంపీ పీ రవీంద్ర నాథ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జో గు ప్రదీప్, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, హుస్సేనీ, స్వామి, నర్సిరెడ్డి, రాందేవ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, వెంకట్‌స్వామి, మల్లేశ్, నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

మొక్కలను సిద్ధంగా ఉంచాలి

బిజినేపల్లి, మే 27: వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో నర్సరీలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి చిన్న ఓబులేశ్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం వట్టెం, పాలెంలో నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సరీల్లో సిట్టింగ్, గ్రేడింగ్ విధిగా నిర్వహించాలని, కలుపుమొక్కలను తొలగించాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన సం దర్భంగా మొక్కలను సిద్ధంగా ఉంచి నాటే ప్రదేశాలను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీ వో కతలప్ప, బీరయ్య, మల్లేశ్, రాజేశ్ ఉన్నారు.

అట్రాసిటీ కేసులో ముగ్గురు అరెస్టు

పెద్దకొత్తపల్లి, మే 27: మండలంలోని చిన్న కారుపాముల గ్రామంలో ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల సమయంలో జరిగిన ఘర్షణలో నాయినోనిపల్లి మైసమ్మ చైర్మన్ శ్రీనివాసులుతోపాటు పది మందిపై అట్రాసిటీ కేసు నమోదైనట్లు ఎస్సై సతీశ్ తెలిపారు. చిన్న కారుపాముల బీజేపీ కార్యకర్తలపై శ్రీనివాసులుతోపాటు మరికొందరు దాడి చేయగా అప్పట్లో కేసు పెట్టగా సోమవారం అట్రాసిటీ కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా వుండగా ఈనెల 28న బీజేపీ ఆధ్వర్యంలో నిందితులను అరెస్టు చేయడం లేదని ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించడం తో సోమవారం ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై వెల్లడించారు.

విరిగిన 203 స్తంభాలు

- రూ.4 లక్షల నష్టం

తిమ్మాజిపేట, మే 27 : తిమ్మాజిపేట మండలం మారేపల్లి, బాజీపూర్ గ్రామాల్లో ఆదివారం ఈదురు గాలులతో కూడిన వర్షానికి విద్యుత్ శాఖకు అపార నష్టం జరిగినట్లు ట్రాన్స్‌కో ఏఈ సాయన్నగౌడ్ తెలిపారు. పైరెండు గ్రామాల్లో 203 స్తంభాలు విరిగి పడడంతోపాటు లైన్లు కూడా పూర్తిగా తెగిపోయాయని, దీంతో ప్రాథమికంగా రూ.4లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రానికి యుద్ధప్రాతిపదిక విద్యుత్ స్తంభాలు, లైన్లు పునరుద్ధరించి రెండు గ్రామాలకు విద్యుత్‌ను సరఫరాను అందించినట్లు చెప్పారు.

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కూలీలు

- కలెక్టరేట్ ఎదుట కూలీల ధర్నా

నాగర్‌కర్నూల్, మే 27: జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలులో కూలీలకు పని ముట్లు, వేసవి అలవెన్స్, పనిప్రదేశంలో కనీస వసతులు, రోజుకు రూ.600 కూలి చెల్లించడంతోపాటు పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి నర్సింహ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమై 18 ఏండ్లు గడుస్తున్న నేపథ్యంలో జిల్లాలోని కూలీలకు చట్టంలో పేర్కొన్న విధంగా పనిముట్లు పార, గడ్డపార, తట్టలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశంలో తాగునీరు ఎండ నుంచి రక్షణకు టెంట్లు, చిన్నపాటి ప్రమాదాలు జరిగితే ప్రథమ చికిత్స కోసం మెడికల్ కిట్లు సమకూర్చడం లేదన్నారు. కొలతలు సకాలంలో చేయడం లేదని, 150మందిని ఒక గ్రూప్ చేయడం వల్ల పని చేసిన వారికి సరైన వేతనం పడడం లేదన్నారు. ప్రతి వారం కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ జిల్లాలో ఎక్కడా పే స్లిప్పులు ఇవ్వడం లేదన్నారు. గతంలో ఎండ తీవ్రత వల్ల నాలుగు నెలలకు కూలీలకు చేసిన పనికి అదనంగా 30 శాతం డబ్బులను కలిపి ఇచ్చే విధానాన్ని కూడా రద్దు చేయడం వల్ల కూలీలకు శ్రమకు తగ్గ వేతనం అందడం లేని ఆరోపించారు. కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి గీత, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్ మద్దతు తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయ అధికారికి అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షుడు బాలస్వామి, మేట్ల సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్, జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్, ఉపాధ్యక్షుడు లాలుగౌడ్, అర్చన, కృష్ణయ్య, అశోక్, కిరణ్, శ్రీను, మహిళా కూలీలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, మే 27: ఆదివారం సాయంత్రం గాలివాన భీభత్సం, పిడుగుపాటుకు మృత్యువాత పడిన మృతుల కుటుంబాలు, నష్టపోయిన బాధిత కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి పరామర్శించారు. ప్రభుత్వ పరంగా మృతుల కుటుంబాలను, నష్టపోయిన బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వర్షాకాలం ప్రారంభంలోనే ప్రకృతిక న్నెర్రచేసి ప్రా ణాలు తీయడం బాధకరమన్నా రు.

మారేపల్లిలో..

తిమ్మాజిపేట, మే 27 : మండలంలోని మారేపల్లిలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులు , వర్షానికి దెబ్బతిన్న ప్రాంతాలను సో మవారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, మాజీ ఎంపీ మల్లు రవి పరిశీలించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ బాధితులు ఎవ రూ అధైర్య పడొద్దని అండగా ఉంటామన్నారు. అనంతరం మారేపల్లి గ్రామంలో పిడుగుపాటుతో మృతి చెందిన వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

మృతుల కుటుంబాలను..

తాడూరు, మే 27 : మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం సమీపంలో ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. షెడ్డు కూలి ప్రమాదంలో నలుగురు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవి సోమవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా మృతుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా కలెక్టర్ ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేశ్, తాడూరు తాసీల్దార్ ప్రమీల మృతికి గల కారణాలను తెలుసుకొని వివరాలను సేకరించారు.

పోలీస్ ప్రజావాణికి 9 ఫిర్యాదులు

ఫిర్యాదుదారులతో ఎస్పీ గైక్వాడ్ వైభవ్

నాగర్‌కర్నూల్, మే 27: నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 9 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా బాధితులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులను బాధితుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

29న లక్ష్మీనర్సింహస్వామి కల్యాణోత్సవం

కల్వకుర్తి రూరల్, మే 27 : మండలంలోని కుర్మిద్దలో లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో ఈనెల 29న మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త కృష్ణారెడ్డి సోమవారం పేర్కొన్నారు. ఉదయం సుప్రభాతసేవ, గణపతిపూజ, అభిషేకం, 11గంటలకు కల్యాణం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

అచ్చంపేటరూరల్, మే 27 : సాంఘిక సంక్షేమ గురుకుల (బాలుర)కళాశాల అచ్చంపేటలో 2024-25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి మిగులు సీట్ల భర్తీకి పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లోక రాములు సోమవారం ప్రకటనలో తెలిపారు. రూ.100 ఫీజుతో ఆన్‌లైన్‌లో ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీలో సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

లింగాల, మే 27 : మండలంలోని రాయవరం శివారులో పొలంలో సోమవారం ఉపాధిహామీ పథకంలో చేపట్టిన ల్యాండ్ లేవలింగ్ పనులను ఎంపీడీవో ఆంజనేయులు పరిశీంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ పనుల్లో బినామీ మస్టర్లకు తావు లేదన్నారు.

కుటుంబానికి అండగా ఉంటాం

వెల్దండ, మే 27 : ఇటీవల మృతి చెందిన కంటోన్‌పల్లికి చెందిన మల్లేశ్‌గౌడ్ కుటుంబానికి గౌడ సంఘం తరపున అండగా ఉంటామని గౌడ సంఘం నాయకులు బాలస్వామిగౌడ్, జంగయ్యగౌడ్, తిర్పతయ్య గౌడ్ అన్నారు. బాధిత కుటుంబాన్ని సంఘం నాయకులు సోమవారం పరామర్శించి రూ.17,500 నగదును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అంజయ్యగౌడ్, యాదగయ్య,గౌడ్, గుండాలుగౌడ్, లింగయ్యగౌడ్, జంగయ్యగౌడ్ ఉన్నారు.

విజయవంతం చేయాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, మే 27 : మారోజు వీరన్న 25వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని నాగర్‌కర్నూల్ సీపీయూఎస్ఐ జిల్లా కార్యదర్శి రాములు సోమవారం ప్రకటనలో కోరారు. జిల్లా కేంద్రంలోని సింగిల్‌విండో ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 29న మారోజు వీరన్న వర్ధంతి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజలు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

ఉప్పునుంతల, మే 27 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై లెనిన్ హెచ్చరించారు. సోమవారం మండలకేంద్రంలోని రైతు సేవా కేంద్రం, రామకృష్ణ ట్రేడర్స్, అగ్రో రైతు సేవా కేంద్రాలను ఏవో సునీతతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల దుకాణాలకు సంబంధించిన రికార్డులు, స్టాకును పరిశీలించారు. అనంతరం వారు మా ట్లాడుతూ విత్తనాలు, ఎరువులను ఎంఆర్‌పీ ధ రకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని రైతులకు విత్తనాలు, ఎరువులకు సంబంధించిన రసీదులు కూడా ఇవ్వాలని ఆదేశించారు.

ఉప్పునుంతలలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై, ఏవో

అమ్రాబాద్ ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలిస్తున్న దృశ్యం

నాణ్యమైన విత్తనాలు అందించాలి

అమ్రాబాద్, మే 27 : ఫర్టిలైజర్ దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని మండల వ్యవసాయాధికారి సందీప్ అన్నారు. సోమవారం మండలంలోని మన్ననూర్ రైతువేదికలో మండలంలోని అన్ని ఫర్టిలైజర్ దుకాణదారుల డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు అమ్రాబాద్ సీఐ శంకర్‌నాయక్ పోలీస్ సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో రిజిస్టర్లు, విత్తనాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవోలు సీ తారాం, భార్గవి, డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

విత్తన కొనుగోలుపై అవగాహన

లింగాల, మే 27 : విత్తనాలు కొనుగోలుపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మగ్దూంపూర్ గ్రామంలో విత్తన కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయధికారి మాట్లాడుతూ రైతులు ఫర్టిలైజర్ దుకాణాలకు వెళ్లి ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రసీదులు తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఆమోదం తెలిపిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. ముందుగా దుకాణాల ముందు ధరల పట్టికను చూసి ఎరువులు, విత్తనాలకు ఎంత ధరలు ఉన్నాయో అవి నాణ్యమైనా లేదా గుర్తించాలన్నారు. ఏమైనా అనుమానం వస్తే మండల వ్యవసాయాధికారులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అంతకుముందు మండల కేంద్రంలో సింగిల్ విండో కార్యాలయంలో జీనుగ విత్తనాలను 60శాతం రాయితీలపై రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఈవోలు చీన్యానాయక్, సురేంద్రరెడ్డి, సీఈవో పాండు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, మే 27 : వానకాలం సీజన్‌లో రైతులకు ప్రభుత్వం ఆమోదం తెలిపిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని ఎస్సై జగన్‌మోహన్ ఫర్టిలైజర్ డీలర్స్‌కు సూచించారు. సోమవారం మండలకేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయశాఖ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఫర్టిలైజర్స్, ఎరువులు, విత్తనాల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాలకు తప్పనిసరిగా అనుమతులు ఉండాలన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా విక్రయాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి నాగార్జున రెడ్డి, ఏఈవోలు సురేందర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో

ఉప్పునుంతల, మే 27 : వానకాలం సీజన్‌లో నకిలీ విత్తనాలపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వెల్టూర్ ఏఈవో భరత్‌కుమార్ సూచించారు. సోమవారం మండలంలోని వె ల్టూర్‌లో రైతులకు అవగాహన కార్యక్రమం ని ర్వహించారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ పండించే పత్తి, మొక్కజొన్న తదితర రకాల విత్తనాలపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో లింగమయ్య యాదవ్, శ్రీ శైలం, జంగిరెడ్డి, బంగారయ్య, బాలరాజు, జంగయ్య, వసంత, జయమ్మ, శేఖర్‌రెడ్డి, సయ్యద్, శ్రీను, బన్నీ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిలీవిత్తనాలు విక్రయించొద్దు

ఊర్కొండ, మే 27 : నకిలీ విత్తనాలు రైతులకు విక్రయించరాదని ఏవో శోభారాణి ఎస్సై వీరబాబు అన్నారు. మండల కేంద్రంలో అగ్రోస్ దుకాణంలో సోమవారం ఎస్సై వీరబాబుతో కలసి ఆమె తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాప్‌లో నకిలీ విత్తనాలు అమ్మకూడదని, కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

తాడూరు, మే 27 : విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సహాయ వ్యవసాయ సంచాలకుడు రమేశ్ బాబు హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం రైతువేదికలో ఫర్టిలైజర్, పురుగుమందుల విక్రయ దారులతో సమావేశం ఏర్పా టు చేశారు.

ఊర్కొండలో తనిఖీ నిర్వహిస్తున్న ఏవో, ఎస్సై

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై జగన్‌మోహన్

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

నాగర్‌కర్నూల్, మే 27: డీలర్లు నకిలీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని నాగర్‌కర్నూల్ మండల వ్యవసాయాధికారి నర్మద హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న రైతు వేదికలో డివిజన్ సహాయ సంచాలకులు రమేశ్‌బాబు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యంగా పత్తి విత్తనాలు అమ్మకాల్లో పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్నటువంటి ధరలకు మాత్రమే అమ్మాల్సిందిగా తెలియజేస్తూ విత్తనాల అమ్మకాల పూర్తి వివరాలను ప్రతిరోజూ సేల్స్ రిజిస్టర్‌లో మెయింటైన్స్ చేయాల్సిందిగా ఆదేశించారు. అమ్మకాల్లో అవకతవకలు ఏమైనా చేసినట్లయితే నకిలీ విత్తనాల అమ్మకాలు, ఎక్కువ రేట్లకు విత్తనాలను అమ్మినట్లయితే ఖచ్చితంగా శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★అర్జెంట్‌గా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ & ITI మెకానిక్స్ కావలెను. మంచి జీతం, వసతి సౌకర్యం కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-339514-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్